

220 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ చెన్నారావు ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆస్పత్రి వైద్యులు కంటి వైద్య పరీక్షలపై అవగాహన, ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు కంటి చూపుకు క్షీణించడానికి గల కారణాలను వివరించారు. ఆధునిక పరికరాలను ఎక్కువగా ఉపయోగించడం, ఆరోగ్యకర ఆహార పదార్థాలు తీసుకోకపోవడం కారణమన్నారు. కిరణ్ ఐ కేర్ ఆప్టిమెట్రిస్ట్ విజయ్ కుమార్ కంటి భద్రత గురించి అవగాహన కల్పించారు. 220 మందికి పరీక్షలు నిర్వహించగా 30 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నాయని వారిని ఆసుపత్రికి పంపించామని తెలిపారు.

అధికార పార్టీ అడ్డదారులు

- ఎంఎల్‌సి ఎన్నికల్లో పైచేయి కోసం విశ్వ ప్రయత్నాలు
- ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు సన్నాహాలు
- దూర ప్రాంత ఓటర్లతో మంతనాలు
- ఓటు వేసి వెళ్లేందుకు టిక్కెట్లు ఏర్పాటు చేస్తున్న వైనం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో పాలక కూటమి ఎదురీదుతోంది. ఏదోరకంగా గట్టెక్కాలని టిడిపి అభ్యర్థిగా ఉన్న పేరాబత్తుల రాజశేఖర్ ప్రయత్నం చేస్తున్నారు. దానికి తగ్గట్టుగా అన్ని రకాలుగా అధికార దుర్వినిగానికి యత్నిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఇప్పటికే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. పట్టభద్రుల స్థానానికి ఈనెల 27న పోలింగ్ జరగనుంది. బరిలో 35 మంది అభ్యర్థులున్నారు. 3,14,984 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 440 పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేశారు. ఈనెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటలతో ప్రచారానికి తెరపడనుంది.

అధికారాన్ని ఉపయోగించుకుని...

అధికారాన్ని ఉపయోగించుకుని ఓటర్లను అన్ని రకాలుగా ప్రభావితం చేసేందుకు కూటమి అభ్యర్థి సన్నాహాలు షురూ చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. నామినేషన్ పత్రాల ఆమోదం నుంచి ఈ వ్యవహారం మొదలైపోయింది. నామినేషన్ ప్రక్రియ నాడే అధికార దుర్వినియోగం జరిగింది. నామినేషన్ వేసేందుకు ఏలూరు కలెక్టర్ కార్యాలయంలోకి టిడిపి, జనసేన పార్టీల మంత్రులు, ఎంఎల్‌ఎలు, నాయకులు చొరబడినప్పటికి అడ్డుకోకపోవడంపై అప్పట్లో విమర్శలు వచ్చాయి. పోలింగ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసే రీతిలో పలుచోట్ల హామీలను గుప్పిస్తున్నారు. సాధారణ ఎన్నికల మాదిరిగా మొత్తం టిడిపి ఎంఎల్‌ఎలు అంతా రంగంలోకి దిగారు. జనసేన, బిజెపి నేతలు కూడా అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కొన్ని చోట్ల బ్యానర్లు, ఫెక్సీలు యథావిధిగానే దర్శనమిస్తున్నాయి. అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి తమ ప్రచారానికి వినియోగించుకుంటున్న వైనంపై అనేక రకాలుగా ఫిర్యాదులు వస్తున్నాయి.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న హామీలపై కూడా ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. ఇదే సమయంలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సుదూర ప్రాంతాలలో ఉన్న వారికి గేలం వేస్తున్నారు. వారితో మంతనాలు సాగిస్తూ రవాణా ఛార్జీల కోసం టిక్కెట్లు తీస్తున్నారు. బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఉద్యోగం, ఉపాధి కోసం వెళ్లిన ఓటర్ల వివరాలను ఇప్పటికే సేకరించిన కూటమి అభ్యర్థి వారికి టిక్కెట్లు తీసి ప్రలోభ పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పోటీలో ఉన్న రాజమండ్రికి చెందిన ఒక అభ్యర్థి ఇప్పటికే విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దూరప్రాంత ఓటర్ల కోసం ఒక క్యూఆర్ కోడ్‌తో ఉన్న పోస్టును పంపుతున్నారు.

గతంలో కూడా గోదావరి జిల్లాలో శాసన మండలి ఎన్నికల్లో పట్టభద్రులను ప్రలోభ పెట్టడానికి చేసిన ప్రయత్నాలన్నీ బెడిసి కొట్టాయి. పట్టభద్రులను ప్రసన్నం చేసుకోవడానికి పనితీరుతో మెప్పించాలి తప్ప ఇతర రూపాలలో వాళ్లను ప్రలోభ పెట్టొచ్చని చేసిన అన్ని రకాల యత్నాలు కూడా తిప్పి కొట్టాయి. గతంలో చైతన్య రాజు, అంతకుముందు ఎంఎల్‌సి అభ్యర్థులు చేసిన ప్రయత్నాలకు అధికార పార్టీ అభ్యర్థి కూడా దిగడంతో కూటమి నేతల వ్యవహార శైలిపై పట్టభద్రల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

దీనిని అడ్డుకుని తీరతామని ఇప్పటికే పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా చెబుతున్నారు. ఇలా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శలు వెల్లువెతుతున్నా సరే వెనక్కి కూటమి నాయకులు వెనక్కి తగ్గడం లేదు. దీంతో ఇది మరింత ముదిరేలా కనిపిస్తోంది. పట్టభద్రులను ఈ రీతిలో ప్రలోభ పెట్టాలనే ధోరణిపై అందరిలోనూ అసహనం వ్యక్తమవుతోంది. ఇది అధికార పార్టీ కూటమికి అసలుకే ఎసరు పెట్టించేలా ఉందని ఆయా పార్టీల నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కూటమిలో జనసేన, బిజెపి నేతలు కొన్నిచోట్ల సహాయ నిరాకరణ చేస్తున్నారు. మరికొన్నిచోట్ల సిట్టింగ్ ఎంఎల్‌ఎలు కూడా అంటీఅంటనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రలోభాలపై ఆధారపడ్డారనే వార్తలు వినిపిస్తున్నాయి.



దూరప్రాంత ఓటర్ల వివరాల కోసం పంపుతున్న క్యూఆర్‌కోడ్‌తో ఉన్న పోస్టు

పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులు ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం, గొల్లప్రోలు

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి డివి రాఘవులు గురువారం పెద్దాపురం మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం పిడిఎఫ్ ఎంఎల్‌సిలు చేస్తున్న కృషిని వివరించారు. తనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గంగా సూరిబాబు, సిఐటియు జిల్లా నాయకులు టి.రాజా, ప్రజాసంఘాల నాయకులు జి.మధు, పాల్గొన్నారు.

గొల్లప్రోలు మండలంలో రాఘవులు ప్రచారం నిర్వహించారు. చేబ్రోలులో ఆదర్శ ఇంజినీరింగ్ కాలేజ్, చేబ్రోలు హైస్కూల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ విద్యారంగంపై ప్రపంచ బ్యాంకు ఒప్పందం రద్దు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ఉద్యోగులకు రావాల్సిన రూ.30 వేల కోట్ల బకాయిలు, పిఆర్‌సిలో పోగొట్టుకున్న రాయితీలు తిరిగి ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు తొట్టిపూడి రాజా, గంగా సూరిబాబు, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఏలేటి నానిబాబు పాల్గొన్నారు.


పెద్దాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న రాఘవులు


గొల్లప్రోలులో ప్రచారం నిర్వహిస్తున్న రాఘవులు

గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-కాకినాడ

ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 23న నిర్వహిస్తున్న గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేయాలని జాయింట్ కలెక్టర్, పరీక్షల జిల్లా కో ఆర్డినేటర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జెసి రాహుల్ మీనా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్ష ఆదివారం ఉదయం, మధ్యాహ్నం రెండు పేపర్లు నిర్వహిస్తారని, ఈ పరీక్షకు కాకినాడ జిల్లాలో 9,379 అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 12 మంది అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ అధికారులను నియమించామన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉదయం పేపర్-1 పరీక్షకు ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5:30 గంటల వరకూ జరుగుతుందన్నారు. ఉదయం 9:45 నిమిషాల తర్వాత, మధ్యాహ్నం 2:45 నిమిషాల తర్వాత అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా హాల్లోకి అనుమతించరని స్పష్టం చేశారు. గ్రూప్-2 పరీక్ష విజయవంతంగా చేసిలా రెవెన్యూ, ట్రెజరీ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ప్రజారవాణా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జె.వెంకటరావు, ఎపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ ఎన్.వెంకటరావు, సెక్షన్ అధికారులు బివి.నవ్యజ్యోతి, ఎం.మాధవీలత, ఎ.దేవ సహాయం, బిసిపిఒ పి.త్రినాథ్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్థక శాఖ జెడి ఎస్.సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ అధికారి కె.కరుణాకర్ బాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సాగర్ మున్సిపల్ హైస్కూల్లో అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఒ జి.ఉష అన్నారు. 3వ రోజు శిక్షణా తరగతులకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు రోజులపాటు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణా తరగతులలో పెద్దాపురం మండల పరిధిలోని 121 మంది అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారన్నారు. జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు మూడేళ్ల పాటు సంవత్సరానికి 40 రోజులు చొప్పున 120 రోజులు నిర్వహించి అంగన్వాడీలకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తారన్నారు. ఈ శిక్షణా తరగతులలో మండల విద్యాశాఖ అధికారులు శర్మ, చౌదరి మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి, ఎంపిడిఒ శ్రీలలిత. జిల్లా రిసోర్స్ పర్సన్స్ జి.రాజు, ఆర్.అనిల్ కుమార్, వి.శివ శంకర్, ఎన్.ఉమాదేవి, ఎ.చంద్రకళ, టివి.రమణమ్మ, సిహెచ్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.


శిక్షణా తరగతులను పరిశీలిస్తున్న కోర్సు డైరెక్టర్లు

పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పిఠాపురం

పురపాలక సంఘం కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పారిశుధ్య కార్మికులు గురువారం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ బుధవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.పైడిరాజు స్థానిక 24వ వార్డ్ పక్షుల మర్రి చెట్టు వద్ద విధులు నిర్వహిస్తుండగా నాగేశ్వరరావు అనే వ్యక్తి దాడి చేశారన్నారు. అనేక కష్టాలకు ఓర్చి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పర్చేలా పారిశుధ్య పనులు చేస్తున్న తమపై ఈ విధమైన భౌతిక దాడులు చాలా దారుణమన్నారు. తక్షణం దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకునేవరకు తాము విధులకు హాజరు కాబోమన్నారు. అనంతరం కార్మికులు మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావుకు వినతిపత్రం అందజేశారు. దాడి విషయం త దృష్టికి రాలేదని దీనిపై సమగ్ర విచారణ జరిపించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

నిరుపేదలకు అండగా ఉంటా

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నిరుపేదలకు ఎంఎంఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. గురువారం ధర్మవరంలో ఈగల కొండమ్మ చేతికి శస్త్ర చికిత్స చేయించుకోవడంతో కొండమ్మను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరరావు,జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుతంగా ఎంఎల్‌సి పోలింగ్

ప్రజాశక్తి-కాకినాడ

ఎంఎల్‌సి పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని ఎంఎల్‌సి ఎన్నికల ఎఆర్ఒ, డిఆర్ఒ జె.వెంకటరావు సూచించారు. ఎంఎల్‌సి ఎన్నికలపై గురువారం కలెక్టరేట్‌లో డిఆర్ఒ వెంకటరావు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎంఎల్‌సి ఎన్నికకు సంబంధించి కాకినాడ జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లు, శిక్షణ కార్యక్రమాలు, ఎన్నికల కోడ్ అమలు, పోలింగ్ కేంద్రాల వివరాలు, పోలింగ్ తేదీ, సమయం, ఓటు వేసే అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మొత్తం ఓటర్ల వివరాలు వంటి అంశాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఒ వివరించారు. జిల్లాలో ఎంఎల్‌సి ఎన్నిక సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఎంఎల్‌సి ఎన్నిక ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లాలో 98 పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల డిటి ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (టిడిపి), ఆర్.వెంకటేశ్వరరావు (వైసిపి), పి హెచ్.రమేష్ బాబు(బిజెపి), ఎస్.అప్పారావు (బిఎస్‌పి), పి.వీరబాబు (సిపిఎం), బి.జయప్రకాశ్ (కాంగ్రెస్), ఎవివి.సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ వెంకట రావు

మహా శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట, పిఠాపురం

సామర్లకోట శ్రీభీమేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి జి.బిందుమాధవ్ గురువారం పరిశీలించారు. ఆలయ ఇఒ బళ్ళ నీలకంఠం ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ నెల 24 నుంచి జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో యాత్రికులకు చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరి రాజు, సామర్లకోట సిఐ ఎ.కృష్ణ భగవాన్, ఎస్ఐ మూర్తి, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు పాల్గొన్నారు.

పిఠాపురం పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్లను ఎస్‌పి బిందు మాధవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా సుమారు లక్ష మంది ఆలయాలనికి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. స్నానం ఆచరించే పుష్కరిణి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఉండేవిధంగా తగు సూచనలు చేశారు. ఎఎస్‌పి మనీష్ దేవరాజ్ పాటిల్, సిఐ జి.శ్రీనివాస్, పిఠాపురం ఎస్ఐలు మణికుమార్, రామకృష్ణ, జాన్ బాషా, ఆలయ ఇఒ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఉన్నారు.


ఏర్పాట్లపై సూచనలు ఇస్తున్న ఎస్‌పి బిందు మాధవ్

కార్టూ'నిజం'




ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎడి వినయ్ మోహన్

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉపాధ్యాయులు విద్యా బోధన, పాఠశాలల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వై.వినయ్ మోహన్ అన్నారు. గురువారం ఆయన పట్టణ పరిధిలోని జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్, వీరేశలింగం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం అమలు, టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పిల్లలకు రక్తహీనత నివారణకు ఐరన్ టాబ్లెట్లు సరఫరా చేయాలన్నారు. బాలికలకు సానిటరీ ప్యాడ్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి.ఆర్.కె చౌదరి, హెచ్ఎం శ్రీదేవి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపించాలి

ప్రజాశక్తి-పిఠాపురం

గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి స్థలం చూపించలేదని, తక్షణం స్థలాలు చూపించాలని ఆలిండియా ప్రోగ్రెసివ్ ఉమెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు శీలం అప్పలరాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జగయ్య చెరువు ప్రాంతంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు ఎస్.అప్పలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలిచ్చారు తప్ప నేటికీ స్థలాలు చూపించలేదన్నారు. తక్షణం స్థలాలు చూపించి, ప్రభుత్వమే వారికి ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తానన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని నేటికీ అమలు చేయలేదన్నారు.

కళాశాల వేడుకలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

1924లో పిఠాపురం రాజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల శత వసంతాల శతాబ్ది వేడుకలను విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు పసల పద్మ రాఘవరావు, కార్యదర్శి కొప్పిరెడ్డి సత్యనారాయణమూర్తి, దవులూరి సుబ్బారావు పిలుపు ఇచ్చారు. స్థానిక వీరఘవపురం వివేకానంద పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావు పేటలోని ఎసిటి సైన్స్ సెంటర్లో గురువారం నారాయణ టెక్నో స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహనలో భౌతిక శాస్త్ర పాఠ్యాంశాలకు సంబంధించి అనేక ప్రయోగాలు విద్యార్థులతో చేయించారు.

భూముల రీ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో భూముల రీ సర్వే ప్రగతిపై అమరావతి నుంచి భూ పరిపాలనా ప్రధాన అధికారి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, విఆర్‌ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-కోటనందూరు

ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తుని ఎల్ఐసి బ్రాంచ్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఎల్ఐసి క్లాస్ 3, 4 ఉద్యోగులు ఒక గంట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఎం.సాయిబాబా, సెక్రటరీ కెవిఎన్‌వి.సత్యనారాయణ మాట్లాడారు. అఖిల భారత బీమా సంఘం పిలుపు మేరకు బీమా సంస్థలో ఉద్యోగ రిక్రూమెంట్ చేసే సంస్థను కాపాడాలని, బీమా సంస్థలో 100 శాతం విదేశీ పెట్టుబడులను వ్యతిరేకించాలని, బీమా ప్రీమియంపై జిఎస్‌టి విధానాన్ని ఎత్తివేయాలని, 1995 నాటి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ సత్యనారాయణ, శర్మ, శోభన్‌కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎడిబి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని రామేశ్వరంపేటలో ఎడిబి రోడ్ జంక్షన్ వద్ద ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు గురువారం చర్యలు చేపట్టారు. పెద్దాపురం ఆర్‌డిఒ శ్రీరమణి, తహశీల్దారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విఆర్‌ఒలు, రెవెన్యూ సిబ్బంది, డిఎస్‌పి శ్రీహరి రాజు, జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ నేతృత్వంలో ఆక్రమణల తొలగింపు ప్రారంభించారు. గృహాలు కోల్పోతున్న బాధితులు మాట్లాడుతూ తమకు అన్యాయం జరుగుతోందని, అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇళ్లు కూలుస్తున్నారని వాపోయారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని జె.కొత్తూరు ఫీడర్‌లో చెట్ల నరికివేత, మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఇఇ బి.వీరభద్రరావు తెలిపారు. జె.కొత్తూరు, బలభద్రపురం, గొల్లలగుంట, గుర్రంపాలెంలో అగ్రికల్చరల్ సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేసినట్టు తెలిపారు. కావున అగ్రికల్చరల్ విద్యుత్ వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి వారికి సహకరిస్తారని ఆయన కోరారు.

భీమేశ్వరాలయంలో రామాచారి పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

భీమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు, సినీ గాయకులు కోమండూరి రామాచారి దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈయన పాడుతా తీయగా కార్యక్రమములో అనేక మంది గాయకులకు తర్ఫీదు నిచ్చి, ఎంతో మంది గాయకులను సినీ ప్రపంచానికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో చీమలకొండ వీరభద్ర ప్రసాద్, గిడుతూరి శ్రీనివాసరావు, బడుగు సీతా రామరాజు (బాబీ), ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలోని సూరంపేటకు వెళ్లే విద్యుత్ లైన్ పనులను అధికారులు గురువారం ప్రారంభించారు. సూరంపేట పట్టణానికి రైల్వే ట్రాక్ అవతల వైపు ఉండడంతో అటువైపున మల్లవరం గ్రామం నుండి విద్యుత్ సప్లయ్ వస్తోందని, దీని ద్వారా అనే ఇబ్బందులు రావడంతో పట్నంలోని విద్యుత్ లైన్ ద్వారా రైల్వే ట్రాక్ క్రింద నుంచి పనులు ప్రారంభించారు. పనులు పూర్తయిన తర్వాత విద్యుత్ సరఫరా చేస్తామని ఎఇ రామచంద్రరావు తెలిపారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తిపై కత్తితో దాడి

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం మండలంలోని కుమారపురం గ్రామంలో వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుమారపురం గ్రామానికి చెందిన బి.రామకృష్ణ భార్యను అదే గ్రామానికి టి.అనంతయ్య అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ సమయంలో అటుగా వస్తున్న రామకృష్ణ సోదరుడు బి.శ్రీనివాస్ అతన్ని ప్రశ్నించాడు. దీంతో వారి ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో కోపోద్రిక్తుడైన అనంతయ్య కత్తి తీసుకొని శ్రీనివాస్‌పై దాడి చేశాడు. శ్రీనివాస్ తలకు గాయమైంది. కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం పిఠాపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై రూరల్ ఎస్ఐ గుణశేఖర్ కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం గౌరీపట్నం ఫ్లైఓవర్ వద్ద ఆగి ఉన్న వ్యానును వెనుక నుంచి స్కూటీ ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరుకు చెందిన ఎన్నేటి గోవిందు విజయవాడ వద్ద గల కండ్రిక గ్రామానికి చెందిన కల్లూరు వినయ్‌కుమార్ బైకుపై ఏలూరు నుంచి నర్సీపట్నం వెళ్తున్నారు. వీరు గౌరీపట్నం ఫ్లై ఓవర్ వద్దకు వచ్చేసరికి అక్కడ ఆగి ఉన్న ఐసర్ వ్యాన్‌ని ఢీకొన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని హైవే అంబులెన్స్‌లో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కల్లూరు వినయ్‌కుమార్ మృతి చెందాడు. ఈ మేరకు ఎఎస్ఐ కె.నాగభూషణం కేసు నమోదు చేశారు.

ఈవ్‌టీజింగ్ కేసులో యువకుని అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లపూడి

తనని ప్రేమించడం లేదని కోపంతో కళాశాలకు వెళ్లి ఆమె దాడి చేసిన ఘటనకి సంబంధించి కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేసినట్లు తాళ్లపూడి ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. మండలంలోని వేగేశ్వరపురం గ్రామంలో గల జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుకుంటున్న ఒక యువతిని నిందితుడు గొల్ల దిలీప్‌కుమార్ ప్రేమపేరుతో వేధించాడు. తనను ప్రేమించాలంటూ ఆమెను చేయికూడా చేసుకున్నాడు. అయినప్పటికీ యువతి నుంచి స్పందన లేకపోవడంతో బుధవారం మరోసారి కాలేజీకి వెళ్లి తనని ప్రేమించకపోతే వదిలేది లేదని, జీవితాన్ని పాడు చేస్తానని బెదిరించాడు. యువతిని కొట్టాడు. దీనిపై యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదవు చేసి నిందితుని అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-కాజులూరు

ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్ కుమార్ హెచ్చరించారు. స్కూల్స్, కాలేజీల వద్ద ఆడపిల్లలను ఇబ్బందులకు గురి చేస్తున్న యువకులపై గొల్లపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి మఫ్టీలో గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కాజులూరులో స్కూల్ వదిలిన సమయంలో ఆకతాయిగా తిరుగుతున్న 13 మంది యువకులను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆడపిల్లలను ఎవరైనా ఏడిపించినా లేక ఇబ్బందులకు గురి చేసినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడినా 9440796559, 112 నెంబర్లకు సమాచారం ఇవ్వాలనఆనరు. ఈ కార్యక్రమంలో హోమ్‌గార్డు నాగేశ్వరరావు, మహిళా పోలీసులు బామరాజు, సుబ్బలక్ష్మి, ధనలక్ష్మి పాల్గొన్నారు.



యువకులకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ మోహన్ కుమార్

రామకృష్ణ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- తాళ్లరేవు

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుడిపూడి రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద గురువారం పరామర్శించారు. రామ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, గంజా సూరిబాబు, వాడ్రేవు వీరబాబు, ధూళిపూడి బాబీ, ఉంగరాల బూరిబాబు, కుడిపూడి కుమార్ పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎంఎల్ఎ దాట్ల

మేలైన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్

ప్రజాశక్తి- గోపాలపురం

మేలైన వ్యవసాయ పద్ధతులు ద్వారా సాగు చేసిన ఉత్పత్తులను ఇండి - గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా 129 దేశాల్లో విక్రయించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు తెలిపారు. రాంపాలెంలో గురువారం నిర్వహించిన పొలంబడిలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు శాస్త్రవేత్తల సూచనల ప్రకారం సాగు చేస్తే మేలైన ఉత్పత్తులు వస్తాయన్నారు. ఈ వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులలో నమోదు చేస్తారన్నారు. పొలాలను తనిఖీ చేసి సమగ్ర సస్యరక్షణ, పంటల సాగు యాజమాన్య పద్ధతలపై సూచనలు ఇస్తారాన్నరు. దగ్గరలో ఉన్నటువంటి రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలతో అనుసంధానం చేసి వారి ద్వారా తనిఖీలు నిర్వహించి పంట పండించిన తదుపరి పంట ఉత్పత్తులను పురుగుమందుల అవశేషాలు ఎంత ఉన్నాయో నాణ్యత నిర్ధారణకు పంపి ధ్రువీకరణ పత్రం ఇస్తారన్నారు. విచక్షణారహితంగా ఎరువులు, పురుగు మందులు వాడరాదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యాన సహాయకులు రాజు, బిందు, మధు, రైతులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - కోరుకొండ

కోరుకొండ మండలం వెస్ట్ గానుగూడెంలో ఆధునికీకరించిన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖను జోనల్ మేనేజర్ షాలిని మీనన్, రాజమహేంద్రవరం రీజినల్ మేనేజర్ విశ్వేశ్వరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ షాలిని మీనన్ మాట్లాడుతూ వెస్ట్ గానుగూడెం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ 1992 నుంచి కోరుకొండ మండలం, సమీప మండలాల గ్రామాలకు సేవలందిస్తుందన్నారు. నూతన శాఖ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవల కోసం ఎటిఎం సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ శాఖ ద్వారా వస్తు, విద్య, వాహన, వ్యవసాయ, బంగారం, పరిశ్రమలకు, రుణ సదుపాయంతో పాటు ఫిక్సడ్ డిపాజిట్స్, సుకన్య సమృద్ధి యోజన, సీనియర్ సిటిజెన్సీ సేవింగ్, ఖాతాలకు సంబంధిత సేవలు పొందొచ్చని తెలిపారు. అదేవిధంగా రాజమహేంద్రవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ విశ్వేశ్వరావు మాట్లాడుతూ ఖాతాదారులకు తక్కువ సమయంలో అధిక సేవలు అందించడం కోసం శాఖ ప్రాంగణమును ఆధునీకరించామన్నారు. ఖాతాదారులు లావాదేవీలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు వహించాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడకూడదని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న షాలినీమీనన్

తల్లిదండ్రులపై ప్రేమతో మెలగాలి

ప్రజాశక్తి - నల్లజర్ల

ప్రతి కుమారుడు తల్లితండ్రుల పట్ల ప్రేమతో మెలగాలని జనసేన గోపాలపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. నల్లజర్లలోని స్థానిక హర్ష మొబైల్ అధినేత మల్లిపూడి రాజారావు తన తండ్రి మల్లిపూడి భాస్కరరావు జ్ఞాపకార్థం ఆయన విగ్రమాన్ని ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసుకున్నారు. దీన్ని సువర్ణరాజు ఆవిష్కరించారు. అలాగే ఆయన జ్ఞాపకార్థం బరియల్‌గ్రౌండ్ వద్ద వాటర్ ట్యాంక్ నిర్మించారు, నల్లజర్లలో బాటసారులు కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి 1000 మొక్కలు పంపిణీ చేశారు. రాజారావు కుటుంబ సభ్యుల సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, అల్లాడ రాజారావు, మల్లిపూడి కృష్ణారావు, జనసైనికులు సాయితరుణ్, కిరణ్, నాని, పండు, గోపి పాల్గొన్నారు.

పలువురికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన తిగిరిపల్లి సుబ్బారావు, మల్లిపూడి విజయభాస్కర్ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట ద్విసభ్య కమిటీ సభ్యులు జెవిఎస్.చౌదరి, కె.రామకృష్ణ, నాయకులు ఎస్.చిన్ని, ఎంఎస్.రామకృష్ణ, కె.శంకరం, టి.గోపి, కూటమి నాయకులు ఉన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - గోపాలపురం

గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఒఎన్‌జిసి, డిప్యూటీ కలెక్టర్ ఎలక్ట్రోల్ రిటర్నింగ్ అధికారి భాగ్యవతి సూచించారు. గురువారం మండలంలోని, గోపాలపురంలో 259, 260, 261 పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఓటర్లకు స్లిప్పులను త్వరితగతన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి లక్ష్మీదేవి, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ కె.నల్లరాజు, విఆర్ఒలు, బిఎల్ఒలు, శ్రీనివాస్, జివివి.లక్ష్మీబాల కుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని సుప్రియకు ఎంఎల్ఎ గొల్లపల్లి అభినందన

ప్రజాశక్తి - యానాం

యానాం లోని డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని నేరెళ్ల సుప్రియ తమిళనాడు టెక్నికల్ బోర్డు నిర్వహించిన సెమిస్టర్ పరీక్షలో 700 మార్కులకు 698 మార్కులు సాధించి తమిళనాడు, పుదుచ్చేరి కళాశాలల టాపర్‌గా నిలిచింది. ఈ మేరకు గురువారం యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ విద్యార్థి సుప్రియను తన నివాసంలో శాలువాతో సత్కరించి అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ పి.వేలాయుధం, ఇసిఇ హెచ్ఒడి నాగ అజ్మీర, సిఇ హెచ్ఒడి చంద్ర శేఖరన్, అధ్యాపకులు చెల్లి జ్ఞానివీరేంద్రనాథ్, రాధాకుమారి, శ్రీదేవి తదితరులు ఉన్నారు. అలాగే యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి తన కార్యాలయంలో సుప్రియను సత్కరించి అభినందించారు. కళాశాలలో ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.



పాఠశాలకు సామగ్రి అందజేత

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని కానూరు ప్రాథమిక పాఠశాల నెం-3కు ఉండ్రాజవరం మండలం పాలింగిలోని ఐడిబిఐ బ్యాంక్ బ్రాంచ్ ఫర్నిచర్, కంప్యూటర్ టేబుల్స్ కుర్చీల, ప్లాస్టిక్ కుర్చీలు, ఆరఓ వాటర్ ప్లాంట్‌ను అందించారు. రూ.55 వేల విలువైన ఈ సామగ్రిని హెచ్ఎం షేక్ మస్తాన్‌కు గురువారం స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రావులపాడు ఐడిబిఐ బ్రాంచ్ మేనేజర్ చంద్రు రమేష్, పాలింగి ఐడిబిఐ బ్రాంచ్ మేనేజర్ నూక కార్తీక్, అసిస్టెంట్ మేనేజర్లు కప్పల అశోక్, కె.కోటేశ్వరరావు, పి.వెంకటరాయుడు, నాగమణి, శాంతి పాల్గొన్నారు.

చిడిపిలో 65 మందికి నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో సర్పంచి పాలడుగుల లక్ష్మణ రావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 65 మందికి వైద్య పరీక్షలు చేశారు. నిడదవోలు శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నడుస్తున్న తాళ్లపూడి బ్రాంచ్‌కి చెందిన వైద్యులు వైద్య సేవలు అందించారు. 11 మందికి ఆపరేషన్ చేయాలని గుర్తించారు.

నేడు చాగల్లు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటల ప్రారంభమవుతుందని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి తెలిపారు. ఎంపిపి మట్టా వీరస్వామి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండలంలోని జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, నియోజవర్గ సాయి అధికారులు హాజరుకానున్నారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి 33/11కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిమిత్తము శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దేవరపల్లి సబ్ స్టేషన్ పరిధి లో 11 కెవి అచ్చియ్యపాలెం ఫీడర్, 11కెవి గొల్లగూడెం ఫీడర్, 11 కెవి దేవరపల్లి ఎంహెచ్‌క్యూ ఫీడర్, 11కెవి బంధపురం ఫీడర్, 11 కెవి ఇండస్ట్రీల్ ఫీడర్, 11కెవి మార్కెట్ ఫీడర్‌లకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తుఆన్నమని ఎపిఇపిడిసిఎల్ ఇఇ నారాయణ అప్పారావుత తెలిపారు. ఆయా ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. దేవరపల్లి, బంధపురం, గొల్లగూడెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. అగ్రికల్చర్ సప్లై ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 6గంటల వరకూ ఉంటుందన్నారు.

కడియం : మురమండ 33/11కెవి సబ్ స్టేషన్ నుంచి సరఫరా అయ్యే మాధవరాయుడు పాలెం11 కెవి ఫీడర్‌కు కొత్త పోల్స్ వేయుట నిమిత్తం విద్యుత్ సరఫరాను శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపేస్తున్నట్టు రాజమహేంద్రవరం రూరల్ ఇఇ దాట్ల శ్రీధర్‌వర్మ తెలిపారు. మాధవరాయుడు పాలెం, దామిరెడ్డి పల్లి గ్రామాలలోని వ్యవసాయ బోర్లకు, గృహాలకు అంతరాయం కలుగునన్నారు.

గోకవరం : గోకవరం మండలంలోని 11కెవి ఆర్ అండ్ ఆర్ కాలనీ ఫీడర్ మరమ్మతుల నిమిత్తమై శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరక ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, పూడిపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ, వీరలంకపల్లి, పెంటపల్లి, రంప ఎర్రంపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలపేస్తామన్నారు. దీనికి వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దాట్ల శ్రీధర్‌వర్మ తెలిపారు.

ఉండ్రాజవరం : మండలంలోని ఉండ్రాజవరం సెక్షన్, ఉండ్రాజవరం సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కెవి, 11కెవి సత్యవాడ ఫీడర్ ట్రీ కటింగ్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సత్యవాడ, ఉండ్రాజవరం గ్రామాల వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.నారాయణఅప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్దామని వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు అన్నారు. మండలంలో పెద్దిపాలెం, ధర్మవరం గ్రామాల్లో గురువారం గిరిబాబు పర్యటించారు. వైసిపి కార్యకర్తలను అభిమానులను కలిశారు. గిరిబాబుకు పెద్దిపాలెంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, శాలువా కప్పి సత్కరించారు. గిరిబాబు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పార్టీ బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేద్దామని గిరిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామిశెట్టి నాని, సర్పంచులు దేవర మానస రమేష్, రాజు, కాశి, దేవర రాధాకష్ణ, చెన్నంశెట్టి భద్రం పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

జీర్ణకోశ వ్యాధితో బాధ పడుతున్న స్థానిక వరహాలయ్యపేటకు చెందిన దారపురెడ్డి హైమావతికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.72,163 చెక్కును ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప గురువారం పంపిణీ చేశారు. గురువారం స్థానిక వత్సవాయి భవనంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాధిత మహిళలకు ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ ఆలీ, క్లస్టర్ ఇన్‌ఛార్జి బొడ్డు ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

ప్రజాశక్తి- శంఖవరం

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, బాధ్యులను శిక్షించాలని బాధితులకు రక్షణ కల్పించాలని జర్నలిస్టులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల పార్వతీపురంలో ప్రజాశక్తి విలేకరి రామారావుపై టిడిపి నాయకుడు వేణుగోపాల్ నాయుడు దాడి చేసి బెదిరింపులకు గురి చేయడం అనాగరిక చర్య అన్నారు. జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు.



వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

శివరాత్రి ఉత్సవాలకు ముదునూరికి ఆహ్వానం

ప్రజాశక్తి-శంఖవరం

శంకవరం మండలం వేలంగిలో దారమల్లాపురంలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు వైసిపి నేత, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మురళీ కృష్ణంరాజుకు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 26న మల్లికార్జున స్వామి మహా శివరాత్రి ఉత్సవానికి హాజరై ఉత్సవాలను ఘనంగా జరిపించాలని ముదునూరిని సభ్యులు కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటలక్ష్మి

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో దివిలి గ్రామం నుండి వచ్చిన సమస్య నేటికీ పెండింగ్లో ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి వేగవంతంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఎస్ఐ వి.మౌనిక, ఇఒపిఆర్‌డి రమణ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, వాకలపూడి

టెండరు నోటీసు

రి.క. నెం. 14/2025 **తేది. 19-02-2025**

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామపంచాయితీకి సంబంధించి 2025-2026ఆర్థిక సంవత్సరం (ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు) లో గ్రామపంచాయితీ నిధులతో పనిచేయుటకు ఈ దిగువ ఉదహరించిన విధముగా కాంట్రాక్టు సిబ్బంది సేవలకు మరియు గ్రామపంచాయితీకి అవసరమైన సామానులు సప్లయిచేయుటకు గాను సీల్డు టెండర్లు, ఈ దిగువ సంతకం చేసినే వారిచే గాని, లేదా వారి యొక్క అనుమతి పొందిన వారిచే గాని ది.04-03-2025వ తేదీ మంగళవారం మధ్యహ్నం12.00 గంటల వరకూ తీసుకొనబడి అదే రోజు అనగా ది.04-03-2025వ తేదీ మధ్యహానం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లకు గాను చెల్లించవలసిన ధరావత్తు పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, వాకలపూడి వారి పేరున చెల్లుబాటు అగు విధముగా డి.డి/ఎమ్.ఆర్. ద్వారా గాని చెల్లించి రశీదును టెండరు షెడ్యూలునకు జతపరచి సీల్డు కవరు ద్వారా టెండరు సమర్పించవలెను. టెండరు షెడ్యూల్స్ ది.03-03-2025వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకూ మాత్రమే ఇవ్వబడును. పై నిబంధనలు పాటించని టెండర్లు మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షెడ్యూలు రేటు, టెండరు షరతులు మరియు ఇతర విషయములు గ్రామపంచాయితీ కార్యాలయము పనిచేయు వేళల యందు వచ్చి తెలుసుకొనవలెను. గ్రామపంచాయితీ నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమములో బిల్లులు చెల్లించబడును. మరియు ఎటువంటి కారణములు చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు గాని, రద్దు పరచుటకు గాని పంచాయితీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము గలదు.

వ.నెం.	ఐటమ్ వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2025-2026 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 59 మంది స్వీపర్లు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
2.	2025-2026 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 8 మంది డ్రయిన్ క్లీనర్సు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
3.	2025-2026 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 4గురు శానిటరీ మేస్త్రీలు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
4.	2025-2026 సం॥నకు ప్రజారోగ్య శానిటేషన్ పని నిమిత్తం ముగ్గురు (3) ట్రాక్టర్ డ్రైవర్లు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
5.	2025-2026 సం॥నకు గ్రా॥పంచాయతి ఏరియాలో ఇంటి పన్నులు వసూలుకు ఇద్దరు(2) కలక్షన్ సేవలు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
6.	2025-2026 సం॥నకు ఒక(1) కంప్యూటర్ ఆపరేటరు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
7.	2025-2026 సం॥నకు ఒక(1) నైట్ వాచ్‌మెన్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
8.	2025-2026 సం॥నకు నలుగురు(4) పి.డబ్ల్యు.ఎస్ స్కీమ్ ఆపరేటర్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
9.	2025-2026 సం॥నకు వీది విధ్యుత్ దీపాలు రిపేర్లుకు ఇద్దరు(2) ఎలక్ట్రీషియన్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ. 100.00
10.	2025-2026 సం॥నకు స్టేషనరీ సామన్లు, బుక్స్ & ఫారమ్ సప్లై చేయుటకు	రూ. 500.00
11.	2025-2026 సం॥నకు రక్షిత మంచినీరు సరఫరా విడిభాగములు సప్లై చేయుటకు	రూ. 500.00
12.	2025-2026 సం॥నకు పబ్లిక్ హెల్త్ కలరా మందులు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్, దోమలమందు, ఇతర కలరా మందులు సప్లైచేయుటకు	రూ. 500.00
13.	గుల్లముగ్గు సప్లయి కొరకు	రూ. 200.00
14.	2025-2026 సం॥నకు ఎలక్ట్రికల్ విడిభాగాలు, ఎల్.ఇ.డి.లైట్లు, ఫిటింగ్‌లు (ఎల్.ఇ.డి. డ్రయివర్స్, ఎల్.ఇ.డి.ఫ్యానల్స్) మీటర్ బాక్సులు వగైరాలు సప్లైచేయుటకు	రూ. 500.00
15.	2025-2026 సం॥నకు పారిశుధ్య పనిముట్లు, రిక్షాలు, ట్రాక్టర్లకు అవసరమగు విడిభాగాలు సప్లై చేయుటకు	రూ. 500.00

నోటు: సదరు టెండర్లు రద్దు చేయుటకు మరియు ఆమోదించుటకు గ్రామపంచాయితీకి అధికారము కలిగియుండును. అవసరమైనచో సహేతుకమైన కారణంతో సదరు టెండర్లు తిరస్కరించబడును మరియు వాయిదా వేయబడును. సదరు టెండర్లు పంచాయతీ తీర్మాణమునకు లోబడి ఆమోదించబడును.

సం/- **పి.పాండురంగారావు**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, వాకలపూడి
కాకినాడ రూరల్ మండలం

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
F.D.I.A. No.6/2024 in O.S. No.32/2017
Between:
1) Guthavalli Baby Padma Suneela
2) Katta Sowjanya Rani ...Petitioners/Plaintiffs
and
Siyyadri Suresh @ Prabhakar & others ..Respondents/Defendant
To:
Respondent-1: Siyyadri Suresh @ Prabhakar, S/o. (late) Chinnayya, aged 59 years, Employee, R/o. Pathetivari Street, 6th Ward, 19th Block, Recherlapeta, Suryaraopeta Sivaru, Kakinada.
Respondent-4: Guthavalli Veera Venkata Kiran Kumar, S/o. (late) Suryanarayana, Hindu, Male, aged 52 years, Employee, R/o. D.No.2-12-4, Maddalavari Street, Perrajupeta, Kakinada.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో 1 మరియు 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**10-03-2025** తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై ఫైనల్ డిక్రీ పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కోకా వెంకటకృష్ణారావు
అడ్వకేట్, ప్రతాప్‌నగర్, కాకినాడ
సెల్: 9000054365

నోటీసు

మహారాజశ్రీ జిల్లా డెలిగేటెడ్ కోర్టు అసన్సోల్, పశ్చిమం బర్ధమాన్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం
Will Probate Case No 22/2021
పిటీషనర్: కంచుమూర్తి అభినవ్ S/o కంచుమూర్తి ఈశ్వర్
Vs
దగ్గరి బంధువు: వడ్డి ప్రేమలత W/o లేట్ సూర్యనారాయణ D/o లేట్ ఎ వి రావు (వెంకట్ రావు) Resident of డోర్ నెంబర్ 3/18 ఏ/12 /2, ఫ్లాట్ నెంబర్-13, బాబా స్వకర్ణిక గ్రాండ్ అపార్ట్మెంట్, అయోధ్య నగర్, పీజీ కాలేజ్ సమీపంలో పిఎస్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా.

పైన తెలిపిన పిటిషనరు పైన తెలిపిన గౌరవనీయమైన కోర్టులో మీ పై వీలునామా ప్రొబిట కేసు నమోదు చేసియున్నారు అంబటి శాంతకుమారి రావు గారు పిటిషనరుకు వ్రాసిన వీలునామా నిమిత్తం పై నెంబరు వాజ్యం లో వడ్డి ప్రేమలత అను మీరు కోర్టు వారు ఎన్ని సమన్లు పోస్ట్ ద్వారా జారీ చేసినను మీరు హాజరు కావట్లేదు. కావున మీరు ఈ ప్రకటన జారీ చేసిన 30 దినముల లోపల వకీలు ద్వారా గాని స్వయంగా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు కౌంటర్ రూపంలో దాఖలు చేయవలె నని లేని పక్షంలో మీ యొక్క కేసు పరోక్షంగా విచారించేదరు అని తెలియ పరచుచున్నాము. ఈ ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయుటకు కోర్టు వారు అనుమతి మంజూరు చేసినారు

తదుపరి వాయిదా తేదీ: 18/3/2025
By order of court
Sd/-
(GOUTAM KUMAR MONDAL),
(SHERISTADAR)
DISTRICT DELEGATE, ASANSOL

ప్రకటన

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 43/2019 in O.S.No. 535/2006

Between:
DHR/వాది : శ్రీ కొండాలమ్మ అమ్మ వారి దేవస్థానం, కానూరు తరుపున కార్యనిర్వహణ అధికారి
మరియు
JDR/ప్రతివాది : కోపెల్ల విజయ్@ విజయకుమార్
JDR Kopella Vijai @ Vijaya Kumar, S/o. Satyanarayana, D.No.1-34, Kanuru, Peravali Mandal, E.G.Dist., A.P-534329

పై నెంబరు దావా గ్రంధము నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు నోటీస్లు మరియు దావాలో సమన్లు పంపించినను అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అనగా పేపర్ ప్రకటన ద్వారా నోటిస్లు శ్రీ కోర్టు వారి ఆర్డర్ వేసినారు. కావున ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజుల లోగా కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// By Order //
ఇందుకూరి వెంకట నరసింహరాజు
DHR తరపు న్యాయవాది, తణుకు
తణుకు
ది.20-02-25, సెల్: 99481 93227